# కేసీఆర్‌పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది

- బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ

**ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

గజ్వేల్, జూన్ 16 (ప్రభన్యూస్); మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో భారతదేశంలోనే అగ్రగామిగా నిలిపిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. అబద్ధపు హామీలు అసత్యపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక కేసీఆర్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎడారి గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం , కొండపోచమ్మ, మల్లన్న సాగర్, రంగ నాయక సాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం రైతుల పొలాల్లోకి గోదావరి జలాలను పారించి రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గత 70 సంవత్సరాల ప్రభుత్వాల హయాంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండి పోయి రైతుల ఆత్మహత్యలు జరిగి యన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు లేని తెలంగాణగా మార్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి, గృహ అవసరాలకు కనురెప్ప పాటు కూడా కరెంటు పోయేది కాదని,కరెంటు కోతలు లేవన్నారు.చీకట్ల నుంచి వెలుగులు నింపిన సూర్యుడు కేసీఆర్ అని 24 గంటలు కరెంటు ఇచ్చారన్నారు. కేసీఆర్ పై విద్యుత్ కమిషన్ విచారణ పేరుతో ప్రస్తుత ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. విద్యుత్ కనుగోలుపై కమిషన్ విచారణ పేరుతో కేసిఆర్ ప్రతిష్టను తగ్గించేల వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా ఏర్పాటు చేసిన జస్టిస్ నర్సింహారెడ్డి కమిషను వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలతో రేవంత్ రెడ్డి సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరు మాసాల్లో ఏదో ఒక సాకుతో రాజకీయ లబ్ధి పొందుతున్న సర్కార్ రేవంత్ సర్కార్ అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు మాసాల్లో రేవంత్ రెడ్డి సర్కార్ దాదాపు 40 వేల కోట్ల అప్పును చేసిందన్నారు.అప్పు చేసిన 40 వేలకోట్ల డబ్బులను ఏ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించారో రేవంత్ రెడ్డి సర్కారును సమాధానం చెప్పాలన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం పేర్లతో ఆరు మాసాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయపబ్బం గడుపుతుందన్నారు, తాజాగా విద్యుత్ కమిషన్ పేరిట సాకులతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ ఆరు మాసాల్లో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం శూన్యమన్నారు, కనీసం దివ్యాంగులకు పెన్షన్ ఇయ్యలేని పరిస్థితుల్లో రేవంత్ సర్కార్ ఉందన్నారు, ఆర్టీసీకి బకాయిలను, రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతు పెట్టుబడి, మహిళలకు ఇచ్చే 2500 రూపాయలు, కౌలు రైతులకు ఇచ్చే భరోసా రేవంత్ సర్కార్ ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అసమర్ధ పాలన కప్పిపుచ్చుకోవడానికి రోజుకొక సాకును చెబుతుందన్నారు. దానికి నిదర్శనమే కేసీఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా మల్లన్న సాగర్ ఆర్ అండ్ కాలనీలో 95శాతం పనులను గత కేసిఆర్ ప్రభుత్వం పూర్తి చేసిందని మిగతా పనులను త్వరగా పూర్తిచేయలన్నారు.

మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ కు ఉన్న కెనాల్స్ పనులను తొందరగా పూర్తి చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.



వంటేరు ప్రతాప్ రెడ్డి

## కేసీఆర్‌ను కలిసిన మాదాడి వినయ్ రెడ్డి

గజ్వేల్, జూన్ 16 (ప్రభన్యూస్)

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ,గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ ను ఆదివారం మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ బీఆర్ఎస్వి నేత మదాడి వినయ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గజ్వేల్ అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ను కలవడం సంతోషంగా ఉందన్నారు.



మాజీ సీఎం కేసీఆర్‌తో వినయ్ రెడ్డి

## అల్పాహారం పంపిణీ

గజ్వేల్, జూన్16 (ప్రభన్యూస్)

గజ్వేల్ లోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్,వాసవి క్లబ్ యూత్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్‌లు పాల్గొని మాట్లాడారు. వాసవి క్లబ్ సభ్యుడు బుస్స సిద్దేశ్వర్ నాగరాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని, మానవ సేవే మాధవ సేవ అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కాశీనాథ్, పడకంటి రవి, కైలాస ప్రశాంత్,ఉమేష్, గందే రమేష్, సామా శ్రీధర్, ఉప్పల చంద్ర శేఖర్,నితీశ్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



అల్పాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

## గోవధపై కఠిన చర్యలు చేపట్టాలి

- మండల బీజేపీ అధ్యక్షుడు

**టేకులపల్లి బాల్ రెడ్డి**

వర్గల్, జూన్ 16(ప్రభన్యూస్);హిందువులు ఆరాధ్య దైవంగా భావించే గోవుల వధపై ప్రభుత్వ కఠిన చర్యలు చేపట్టాలని, నిషేధ చట్టం అమలు చేయాలని వర్గల్ మండల బిజెపి అధ్యక్షులు టేకులపల్లి బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గోవధ, గోవుల రవాణ, గొడ్డు మాంసం విక్రయం, జంతు సంరక్షణపై కోర్టులు స్పష్టమైన వైఖరిని ప్రకటించినప్పటికీ ప్రభుత్వాలు వాటిని ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా గోవధపై కొన్ని రాష్ట్రాలు కఠిన శిక్షలు వేస్తూ జైలు శిక్షలు విధిస్తుండగా, గుజరాత్, గోవా, పంజాబ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్రతదితర రాష్ట్రాలలో నిషేధ చట్టాలు అమలవుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే జంతు సంరక్షణపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడంతో యదేచ్ఛగా గోవధ, గో రవాణ, మాంస విక్రయం జరుగుతున్నట్లు విమర్శించారు. గోవధ 2017 చట్టం ప్రకారం పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో గోవధ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

కాగా స్వాతంత్రం వచ్చేనాటికి 30 కోట్ల జనాభా ఉన్న దేశంలో 130 కోట్ల గోవులు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 20 కోట్లకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవుల సంరక్షణ, రవాణ, మాంస విక్రయాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలను చైతన్యం చేస్తామని, వాటిని కాపాడే క్రమంలో ఆందోళనలు చేపడతామని వివరించారు.



మండల బీజేపీఅధ్యక్షుడు టేకులపల్లి బాల్ రెడ్డి

## ఎంపీ రఘునందన్ రావు ఆరోపణలు నిరాధారమైనవి

- డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు జహంగీర్

ములుగు, జూన్ 16 (ప్రభన్యూస్)

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్న మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు మెదక్ పార్లమెంట్ అభివృద్ధి పై దృష్టిసారించి ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలి కానీ అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు జహంగీర్లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ములుగులోని జహంగీర్ స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామం లో దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని లాక్కున్నాడని ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిపై చేసిన అసత్య ఆరోపణలు ఎంపీ రఘునందన్ రావు వెంటనే వెనక్కి తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. గెలిచిన ఆనందంలో మీరు జరుపుకుంటున్న విజయోత్సవ సభలో అసత్యపు మాటలు మాట్లాడడం పద్ధతి కాదని మీ వద్ద ఏవైనా సాక్షాదారాలుంటే నిరోపించాలి నిరూపించకుంటే ఎంపీ పదవికి రాజీనామా చేస్తారా అని సవాలు విసిరారు. అనవసర మాటల తో తప్పుడు ప్రచారాలను చేస్తూ ప్రజలను తప్పుదో పట్టించడం మీకే చెల్లిందన్నారు. గతంలో ఉప ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి ఎలాంటి అభివృద్ధి చేయకపోగా మాట తప్పిన మీరు బిఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం పద్ధతి కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొన్యాల బాల్‌రెడ్డి, తారక సురేష్,నరసింహారెడ్డి తదితరు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంజిరెడ్డి, జహంగీర్


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27.06.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942510232 | మహ్మద్ ఎ.అహ్మద్ | తండ్రి మహ్మద్ అబ్దుల్ గఫార్ | మెదక్, ఇంటి హెచ్ నెం.7 167 శ్రీవాణి హైస్కూల్ ప్రక్కన పటాన్‌చెరు మున్సిపాలిటీ, నాగులమ్మ గడ్డ, పటాన్‌చెరు, సంగారెడ్డి, తెలంగాణ - 502319 | 19/01/2024 | 154,058.36 |
| జూబ్లీహిల్స్ | 103942510505 | మహ్మద్ ఎ.అహ్మద్ | తండ్రి మహ్మద్ అబ్దుల్ గఫార్ | మెదక్, ఇంటి హెచ్ నెం.7 167 శ్రీవాణి హైస్కూల్ ప్రక్కన పటాన్‌చెరు మున్సిపాలిటీ, నాగులమ్మ గడ్డ, పటాన్‌చెరు, సంగారెడ్డి, తెలంగాణ - 502319 | 16/02/2024 | 103,678.69 |

**వేలం తేది : 27.06.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్